జనం కోసం - మన అక్షరం

# అక్షర వెలుగు

www.aksharavelugu.com

తెలుగు దిన పత్రిక

TELTEL02057

బుధ వారం 23.03.22 | తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ | ఎడిటర్ : పృధ్విరాజు. జి | సంపుటి - 01, సంచిక-33 | పేజీలు - 4 | వెల రూ. 5

Published From Hyderabad Circulated by Hyderabad, Rangareddy, Nalgonda, Karimnagar, Warangal, Mahaboobnagar, Kammam, Medak




## గిరిజనుల రిజర్వేషన్ల పెంపుపై కేంద్ర మంత్రి బిశ్వేశ్వర్ పచ్చి అబద్దాలు

**రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్ రావు**

**హైదరాబాద్, మార్చి 22 (అక్షర వెలుగు):** గిరిజనుల రిజర్వేషన్ల పెంపు పై కేంద్రం తీరును ఎండగట్టారు. మంగళవారం టీఆర్ఎస్ భవన్‌లో ఏర్పాటు చేసిన పత్రికా సమావేశంలో మంత్రి హరీశ్‌రావు మాట్లాడుతూ.. భారత పార్లమెంటరీ వ్యవస్థను అవమానించారు. రాజ్యాంగాన్ని అవమానపర్చారు. వారి మాటలు తెలంగాణ రాష్ట్ర గిరిజనుల మనోభావాలను దెబ్బతీసాయి. రాష్ట్ర ప్రభుత్వాన్ని అవమానపర్చేలా ఉన్నాయి. తెలంగాణ వచ్చిన తొలి నాళ్లలోనే గిరిజనుల రిజర్వేషన్ల బిల్లును అసెంబ్లీలో ఆమోదించి కేంద్రానికి పంపడం జరిగింది. గిరిజనుల రిజర్వేషన్ల పెంపుపై రాష్ట్ర ప్రభుత్వం నుండి ఎలాంటి ప్రతిపాదనలు అందలేదని కేంద్ర మంత్రి బిశ్వేశ్వర్ పచ్చి అబద్దాలు మాట్లాడారు. పార్లమెంట్ లో ప్రశ్న అడిగిన ఉత్తమ్ కుమార్ రెడ్డికి సోయి లేదు. శాసన సభలో గిరిజన బిల్లును ఆమోదించినప్పుడు ఆయన పీసీసీ అధ్యక్షుడు, శాసన సభలో సభ్యుడు. ఈ బిల్లుకు కాంగ్రెస్ ఆమోదం తెలిపింది. ఈ బిల్లులో ఉత్తమ్ కుమార్ రెడ్డి భాగస్వామి. నువ్వే కదా అసెంబ్లీలో ఉన్నది. జీవన్ రెడ్డి (మిగతా 3వ పేజీలో)




## పెట్రో ధరలపై విపక్షాల ఆందోళన

**రాజ్యసభలో నిరసనలతో రెండుసార్లు వాయిదా**

**న్యూఢిల్లీ, మార్చి 22 (అక్షర వెలుగు):** పెట్రోల్, ఎల్పీజీ ధరల పెంపుదలను నిరసిస్తూ విపక్షాలు రాజ్యసభలో ఆందోళన చేపట్టాయి. ప్లకార్డులు ప్రదర్శించిన విపక్ష ఎంపీలు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. దీంతో చైర్మెన్ వెంకయ్యనాయుడు సభను తొలుత 12 గంటలకు వాయిదా వేశారు. ఆ తర్వాత రెండవసారి కూడా వెల్‌లోకి దూసుకువచ్చిన విపక్ష సభ్యులు నినాదాలతో హోరెత్తించారు. దీంతో డిప్యూటీ చైర్మెన్ సభను మధ్యాహ్నం రెండు గంటలకు వాయిదా వేశారు. పెట్రోల్‌పై ఇవాళ 90 పైసలు, గ్యాస్ సిలిండర్‌పై రూ.50 పెంచిన విషయం తెలిసిందే. అంతకుముందు చైనాలో విమాన ప్రమాదంలో మృతిచెందిన వారికి సభ నివాళి అర్పించింది. దాదాపు 137 రోజుల తర్వాత పెట్రోల్, డీజిల్‌పై ధరలను పెంచారు. చివరిసారి 2021, నవంబర్ 2వ తేదీన పెట్రోల్ ధరలు పెంచారు.

# ఓటమి భయంతోనే కేసీఆర్ డ్రామాలు

- 105 సీట్లు వచ్చే నమ్మకం ఉంటే పికె ఎందుకు
- ఓటమి భయంతోనే కెసిఆర్ డ్రామాలు
- ఎరువుల ధరలు పెంపుతో రైతులు అప్పులపాలు
- కౌలురైతులకు కూడా రైతుబంధు ఇవ్వాలి
- కాంగ్రెస్ ఎంపీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి
- కెసిఆర్ దోపిడీకి సహకరిస్తోన్న బిజెపి
- సింగరేణి దోపిడీపై సిబిఐ విచారణ చేయాలి
- ఢిల్లీలో పిసిసి చీఫ్ రేవంత్ రెడ్డి డిమాండ్



**న్యూఢిల్లీ, మార్చి 22 (అక్షర వెలుగు):** వచ్చే ఎన్నికల్లో 105 సీట్లు సాధిస్తామని చెబుతున్నా కేసీఆర్... పీకేను ఎందుకు తెచ్చుకున్నారని కాంగ్రెస్ ఎంపీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ప్రశ్నించారు. ఢిల్లీలో టీపీసీసీ ప్రెసిడెంట్ రేవంత్ రెడ్డితో కలిసి మీడియా సమావేశంలో మాట్లాడారు. కేసీఆర్‌కు ఓటమి భయం పట్టుకుందని, అందుకే పీకేని పిలిపించుకున్నారని ఆరోపించారు. దేశంలోనే తెలంగాణ ధనిక రాష్ట్రమంటూ రాష్ట్రాన్ని అప్పులపాలు చేశారన్నారు. రూ.20 వేల కోట్లు ఖర్చుపెడితే రాష్ట్రం ప్రభుత్వమే ధాన్యం కొనుగోలు చేయవచ్చని, కానీ ఈ విషయంలో కేసీఆర్ డ్రామా ఆడుతున్నారన్నారు. ధాన్యం కొనుగోలు జాప్యం వల్ల ఎంతో మంది రైతులు చనిపోయారన్నారు. ఎరువులకు ధరలు పెంచి రైతులను అప్పులపాలు చేశారని, మద్ధతు ధర ఇవ్వాలని డిమాండ్ చేశారు. కౌలు రైతులకు కూడా రైతు బంధు అమలు చేయాలన్నారు. సింగరేణిని ప్రైవేట్ పరం చేయాలని కేసీఆర్ ప్రయత్నిస్తున్నారని, కోల్ మైన్ టెండర్లలో అవినీతి జరుగుతోందన్నారు. ఆయన బంధువు ప్రతిమా శ్రీనివాస రావుకు నైనీ కోల్ మైన్ ను కాంట్రాక్ట్ ఇచ్చేందుకు ప్లాన్ చేస్తున్నారన్నారు. కోల్ మైన్ టెండర్ వ్యవహారం కాళేశ్వరం, మిషన్ భగీరథ మించిన మెగా స్కాం అని కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. సింగరేణి సీఎండీ శ్రీధర్ ను వెంటనే తప్పించి, పారదర్శకంగా టెండర్లు ఖరారు చేయాలని డిమాండ్ చేశారు. మూసీ నదిని ప్రక్షాళన చేయాలని వారం కిందట పీఎం మోడీని కలిసి వివరించినట్లు వెంకట్ రెడ్డి తెలిపారు. మూసీ నది కలుషితమై ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారన్నారు. నమామి గంగా పేరుతో గంగా నది ప్రక్షాళనకు కేంద్రం రూ.30 వేల కోట్లు కేటాయించిందని, మూసీ నదికి కనీసం రూ.3 వేల కోట్లు ఇవ్వాలని కేంద్రాన్ని డిమాండ్ చేశారు. హైదరాబాద్, విజవాడ హైవేను 6లేన్లు చేయాలని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీని కలిసి లేఖ ఇచ్చినట్లు తెలిపారు. హైవే ఎ÷-టకెన్షన్ కు జీఎంఆర్ ముందుకు రాకుంటే కొత్త కంపెనీకి ఆ బాధ్యతలు అప్పచెప్పాలని మంత్రికి చెప్పానన్నారు. అలాగే తెలంగాణ చీఫ్ సెక్రటరీపై చర్యలు తీసుకోవాలని కేంద్రానికి ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ప్రతి పార్టీలో అంతర్గత విభేదాలు ఉంటాయని, అవి త్వరలోనే సమసిపోతాయని ఎమ్మెల్యే జగ్గారెడ్డి విషయంలో స్పందించారు. చివరి రక్తపు బొట్టు వరకు కాంగ్రెస్ లోనే కొనసాగుతానన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ దోపిడికి బీజేపీ సహకరిస్తోందని టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి ఆరోపించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తెలంగాణ ప్రజలను మోసం చేస్తున్నాయని అన్నారు. లక్షల కోట్లు దోచుకుంటున్న సీఎం కుటుంబాన్ని జైలుకు పంపుతామని బీజేపీ నాయకులు ఉపన్యాసాలు ఇస్తున్నారే తప్ప కేంద్రం ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని విమర్శించారు. అవినీతిపై విచారించే దమ్ము బిజెపికి లేదన్నారు. ఇద్దరి మధ్య లోపాయకారి ఒప్పందం ఉందన్నారు. ధాన్యం (మిగతా 3వ పేజీలో)

## బియ్యారం బండారం బయట పడకుండా కెసిఆర్ తంటాలు

**బిజెపి అధ్యక్షుడు బండి సంజయ్**

- వడ్ల కొనుగోళ్లపై కావాలనే యాగీ చేస్తున్నారు
- అన్ని రాష్ట్రాల మాదిరే తెలంగాణలోనూ కొనుగోళ్లు
- కాశ్మీర్ ఫైల్స్‌పై విమర్శలు అర్థరహితం



**న్యూఢిల్లీ, మార్చి 22 (అక్షర వెలుగు):** బియ్యం బండారం బయటకువస్తుందనే సిఎం కెసిఆర్ వడ్ల నాటకానికి తెరతీసారాని బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు బండి సంజయ్ ఆరోపించారు. వడ్ల కొనుగోలుపై కేంద్రాన్ని బద్నాం చేసే కుట్ర జరుగుతోందన్నారు. వడ్లు మాత్రమే కొనాలంటూ కేసీఆర్ కొత్త నాటకానికి తెరలేపారన్నారు. కేసీఆర్ ఎప్పుడు ఏం మాట్లాడుతారో తెల్వదన్నారు. ఫామ్ హస్ లో వరి పండించి.. రైతులను మాత్రం వరేస్తే ఉరి అంటుండన్నారు. రైతులు ఇబ్బంది పడుతుంటే చూసి కేసీఆర్ రాక్షస ఆనందం పొందుతున్నారన్నారు. వడ్లు కొనేందుకు కేంద్రం సిద్ధంగా ఉందన్నారు. కేసీఆర్ తీరుతో రాష్ట్ర రైతాంగం తీవ్ర ఇబ్బందుల్లో ఉందన్నారు. మొన్నటి వరకు ముందస్తు ఎన్నికలంటూ ప్రచారం చేసిన కేసీఆర్ .. ఐదు రాష్ట్రాల ఎన్నికల ఫలితాలతో వెనకడుగు వేశారన్నారు. మళ్లీ ముందస్తు ఎన్నికలకు వెళ్లే ప్రసక్తేలేదని కేసీఆర్ అంటున్నారన్నారు. అందుకే కేసీఆర్ ఫామ్ హౌస్ నుంచి బయటకు రావడం లేదన్నారు. కేసీఆర్ సోయి లేకుండా మాట్లాడుతున్నారన్నారు. రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి వస్తదన్నారు. తెలంగాణలో బీజేపీకి 95 నుంచి 105 సీట్లు, టీఆర్ఎస్ కు 9 లేదా 10 సీట్లు వస్తాయన్నారు. కశ్మీర్ ఫైల్స్ వంటి సినిమాలు కేసీఆర్ కు (మిగతా 3వ పేజీలో)

## ఎసిబి వలలో ట్రాన్స్‌కో డీఈ

**భారీగా ఆస్తుల గుర్తింపు**



**నల్లగొండ, మార్చి 22 (అక్షర వెలుగు):** రెండు లక్షలు లంచం తీసుకుంటూ ఓ ట్రాన్స్‌కో డీఈ ఏసీబీ అధికారులకు పట్టుబడ్డాడు. మిర్యాలగూడలోని విద్యుత్ డీఈ కార్యాలయంలో ఏసీబీ అధికారులు దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో డీఈ మురళీధర్ రెడ్డి లంచం తీసుకుంటూ ఏసీబీకి దొరికిపోయారు. ఏసీబీ అధికారుల ప్రాథమిక సమాచారం ప్రకారం .. లైన్‌మెన్‌గా పనిచేస్తున్న గుంటూరు శ్రీనివాస్ తన సెలవుల క్రమబద్ధీకరణ చేయాలని డీఈ మురళీధర్ రెడ్డిని కోరారు. అందుకు గాను డీఈ రూ.2.50 లక్షలు డిమాండ్ చేశారు. అంత డబ్బు ఇవ్వలేనని చెప్పినా డీఈ ససేమిరా అన్నారు. విసిగిపోయిన లైన్ మెన్ శ్రీనివాస్ నల్లగొండ ఏసీబీ అధికారులను ఆశ్రయించారు. వారి సూచనల మేరకు మంగళవారం రూ.2 లక్షలు తీసుకుంటుండగా డీఈ మురళీధర్ రెడ్డిని రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. అదేవిధంగా డీఈ మురళీధర్‌కు చెందిన హైదరాబాద్‌లో ఒక ఇల్లు, నల్లగొండలో రెండు ఇండ్లపై దాడులు చేసి వివరాలు సేకరిస్తున్నారు. ఈ ఆపరేషన్ లో 40 మంది ఏసీబీ అధికారులు పాల్గొన్నారు.




**నాగార్జునసాగర్, మార్చి 22 (అక్షర వెలుగు):** పైలాన్ కాలనీలోని గీతా మందిరం ప్రధాన గేటు ముందు మురుగు కాలువ పారుతుండటంతో ఆలయానికి వెళ్లే భక్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వెంటనే సంబంధిత అధికారులు స్పందించి ఈ సమస్యలు పరిష్కరించాలని భక్తులు కోరుతున్నారు.

## తెలంగాణలో పెరుగుతున్న విద్యుత్ వాడకం

**వేసవి డిమాండ్‌తో అప్రమత్తమైన అధికారులు**



**హైదరాబాద్, మార్చి 22 (అక్షర వెలుగు):** వేసవి ప్రారంభంతో తెలంగాణలో విద్యుత్ డిమాండ్ పెరుగుతోంది. ఇది ఏటా జరిగే ప్రక్రియే. నిరతంర విద్యుత్ సరఫరా కారణంగా ప్రజలు కూడా బిల్లులకు వెరవడం లేదేమో అనిపిస్తుంది. దీంతో వినియోగంలో ఆల్‌టైమ్ రికార్డు త్వరలో నమోదుకానుందని విద్యుత్ వర్గాలు చెబుతున్నాయి. తెలంగాణ వచ్చిన నాటి పరిస్థితితో పోల్చుకుంటే ప్రస్తుతం డిమాండ్ 142.6 శాతం అధికమని అంటున్నారు అధికారులు. ముందు ముందు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నట్లు చెబుతున్నారు. విద్యుత్ వినియోగం పెరగగనుండడంతో కరెంట్ సరఫరాలో ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నారు. తెలంగాణలో కరెంటు డిమాండ్ ఆల్ టైమ్ రికార్డుకు దగ్గర్లో ఉంది. గత ఏడాది మార్చి చివర్లో 13 వేల 688 మెగావాట్ల విద్యుత్ డిమాండ్ ను అధిగమించింది. అయితే గతేడాది మార్చి 4న అత్యధికంగా నమోదైన విద్యుత్ డిమాండ్.. ఈ ఏడు ఇప్పటికే అధికమించింది. ఈ నెలాఖరు లోగా 14 వేల మెగావాట్ల విద్యుత్ వినియోగం దాటే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఉమ్మడి ఎపిలో 2014 మార్చి 23న అత్యధికంగా 13వేల 162 మెగావాట్ల కరెంటును వాడగా ప్రస్తుతం తెలంగాణలో అంతకుమించి విద్యుత్ డిమాండ్ పెరిగింది. అప్పటితో పోలిస్తే కరెంటు కనెక్షన్లు కూడా పెరిగాయి. దీంతో ఎండాకాలం ప్రారంభం కాకముందే రాష్ట్రంలో కరెంట్ డిమాండ్ పెరుగుతోందని అధికారులు అంటున్నారు. రానున్న రోజుల్లో మరో 50 లక్షల కనెక్షన్లు పెరిగే అవకాశం ఉందన్నది వారి మాట. ఇటు ఉక్కపోత కూడా ప్రారంభం కానుండడంతో కొన్ని రోజుల్లోనే కరెంటు వినియోగం 14 వేల మెగావాట్లు దాటే అవకాశం ఉందని లెక్క కడుతున్నారు. పెరుగుతున్న విద్యుత్ వినియోగానికి అనుగుణంగా పంపిణీ వ్యవస్థను మరింత (మిగతా 3వ పేజీలో)

## పద్మశ్రీలు పొందిన వారికి కిషన్ రెడ్డి అభినందనలు

**తెలుగు వారిని సన్మానించిన బండి సంజయ్**





**న్యూఢిల్లీ, మార్చి 22 (అక్షర వెలుగు):** తెలుగు రాష్ట్రాల నుంచి పద్మ అవార్డులు అందుకున్న దర్శనం మొగులయ్య, సహస్రావధాని గరికపాటి నరసింహారావు, గోసవీడు షేక్ హసన్ సాహెబ్‌కు కేంద్రమంత్రి కిషన్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు కిషన్ రెడ్డి టిట్టర్‌లో ఫొటోలను పోస్ట్ చేసి అభినందించారు. ఆయా రంగాల్లో వారు చేసిన అపారమైన కృషికి ఈ అవార్డులు దక్కాయంటూ ప్రశంసలు కురిపించారు. కాగా.. భారత తొలి సీడీఎస్ జనరల్ బిపిన్ రావత్‌కు మరణానంతరం కేంద్ర ప్రభుత్వం పద్మ విభూషణ్ (మిగతా 3వ పేజీలో)

## నా పంచాయితీ అంతా రేవంత్ రెడ్డితోనే

**మీడియా సమావేశంలో ఎమ్మెల్యే జగ్గారెడ్డి**



- నాకు ఝలక్ ఇచ్చుడు కాదు..నేనే ఝలక్ ఇవ్వబోతున్నా
- మున్ముందు రేవంత్ అసలు స్వరూపం బయటపెడతా
- చంద్రబాబు రేవంత్‌కు సరిగా ట్రైనింగ్ ఇవ్వలేదు
- పిసిసి చీఫ్ పదవి నేను కూడా ఆశించాను
- తాను సోనియా, రాహుల్‌లకు విధేయుడను
- కెసిఆర్‌తో రాజకీయ విభేదాలు లేవు

**హైదరాబాద్, మార్చి 22 (అక్షర వెలుగు):** తన పంచాయితీ అంతా రేవంత్ రెడ్డితోనే అని కాంగ్రెస్ సీనియర్ నేత, సంగారెడ్డి ఎమ్మెల్యే జగ్గారెడ్డి మంగళవారం మీడియా సమావేశంలో సంచలన వ్యాఖ్యలు చేశారు. తాను కాంగ్రెస్ పార్టీలో ఉండాలనే అనుకుంటున్నానని స్పష్టం చేశారు. పీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి నాకు ఝలక్ ఇచ్చుడు కాదు.. (మిగతా 3వ పేజీలో)

# పబ్లిక్ పోర్టబుల్ టాయిలెట్‌ను ఆటో ట్రాలీ డ్రైవర్ చోరీ

**హైదరాబాద్, మార్చి 22 (అక్షర వెలుగు):** పబ్లిక్ పోర్టబుల్ టాయిలెట్‌ను 36 ఏళ్ల ఆటో ట్రాలీ డ్రైవర్ చోరీ చేశాడు. మల్కాజిగిరి పోలీసులు సోమవారం మెదక్ జిల్లాకు చెందిన దోమల్‌గూడ నివాసి ఎం జోగయ్యను అరెస్టు చేశారు. జోగయ్య తన ఇతర ఇద్దరు సహచరులు బుద్ధ భవన్‌లో జిహెచ్‌ఎంసి ఉద్యోగి అరుణ్ కుమార్ మరియు ఆనంద్‌బాగ్‌లోని జైన్ కన్‌స్ట్రక్షన్‌కు చెందిన బిక్షపతితో కలిసి ప్రభుత్వ ఆస్తులను దొంగిలించారు. మల్కాజిగిరి - ఎవరుప్రస్తుతం పరారీలో ఉన్నాడు. పోలీసుల కథనం ప్రకారం, జోగయ్య పబ్లిక్ టాయిలెట్‌ను ముషీరాబాద్‌లోని స్క్రాప్ విక్రేతకు రూ. 45,000కి విక్రయించాడుఅతను తన వ్యక్తిగత ఖర్చుల కోసం డబ్బును ఉంచుకున్నాడు. గత వారం జీహెచ్‌ఎంసీ డిప్యూటీ కమిషనర్ జి.రాజు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి నిఘా కెమెరాల సాయంతో జోగయ్యను గుర్తించి అరెస్టు చేశారు. నగదు రికవరీ చేయబడింది మరియు ఆటో ట్రాలీని స్వాధీనం చేసుకున్నారు, "అని ఒక పోలీసు అధికారి తెలిపారు. పోలీసులు మిగిలిన ఇద్దరి కోసం వెతుకుతున్నారు.

# హైదరాబాద్‌లో సివిల్ ఏవియేషన్‌పై ఆసియాలోనేఅతిపెద్ద ఈవెంట్...



**హైదరాబాద్, మార్చి 22(అక్షర వెలుగు):** సివిల్ ఏవియేషన్ (కమర్షియల్, జనరల్ మరియు బిజినెస్ ఏవియేషన్)పై ఆసియాలో అతిపెద్ద ఈవెంట్ 'వింగ్స్ ఇండియా 2022'. మార్చి 24 నుండి 27 వరకు జరగనుంది, ఇది హైదరాబాద్‌లోని బేగంపేట్ విమానాశ్రయంలో జరుగుతుంది, దీనిని పౌర విమానయాన మంత్రిత్వ శాఖ ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఛాంబర్స్ నిర్వహిస్తుంది. సోమవారం వాణిజ్యం, పరిశ్రమ నార్త్ జోన్ డీసీపీ చందన దీప్తి(ఐపీఎస్) హైదరాబాద్‌లోని బేగంపేట విమానాశ్రయంలో ఏర్పాటు చేసిన భద్రతా ఏర్పాట్లను స్వయంగా సందర్శించి పరిశీలించి ఫూల్ ప్రూఫ్ సేఫ్టీ సెక్యూరిటీ ఏర్పాట్లకు ఆదేశాలు జారీ చేశారు.

# పాలమూరులో అతిపెద్ద విత్తన బంతుల తయారీ

## గ్రీన్ ఇండియా ఛాలెంజ్‌కు అంకితమిచ్చిన అవార్డు

**హైదరాబాద్, మార్చి 22 (అక్షర వెలుగు):** మహబూబ్ నగర్ జిల్లాలో విత్తన బంతులను తయారు చేసి అతి పెద్ద కార్యంతో గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డు సాధించిన సందర్భంగా అవార్డును గ్రీన్ ఇండియా ఛాలెంజ్‌కు అంకితమిచ్చారు. బేగంపేటలోని టూరిజం ప్లాజా హోటల్‌లో గిన్నిస్ సర్టిఫికెట్‌ల ప్రదాన కార్యక్రమం నిర్వహించారు. రాజ్యసభ సభ్యుడు జోగినపల్లి సంతోష్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మహబూబ్ నగర్ జిల్లాలో 2087 ఎకరాలలో కేసీఆర్ అర్బన్ ఎకో పార్క్ ను చేపట్టి అందరికీ ఆదర్శంగా నిలిచారని ఆయన మంత్రి శ్రీనివాస్ గౌడ్‌పై ప్రశంసలు కురిపించారు. కేసీఆర్ అర్బన్ ఎకో పార్కులో మినీ జూ ఏర్పాటు చేసేందుకు తన నిధుల నుంచి రూ. 50 లక్షలు మంజూరు చేస్తున్నట్లు సంతోష్ కుమార్ ప్రకటించారు. జిల్లా మహిళా సంఘాలు 2023లో 3 కోట్ల విత్తన బంతులు తయారు చేయాలని ఆయన పిలుపునిచ్చారు. మంత్రి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ జిల్లాలో గత సంవత్సరం 2 కోట్ల 8 లక్షల 24 వేల విత్తన బంతులను మహిళా సంఘాలు తయారుచేసి చల్లారని చెప్పారు. జిల్లాకు గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డ్ రావడం గర్వకారణమన్నారు.

# కళ్యాణ లక్ష్మీ షాధిముబారక్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే మహేష్ రెడ్డి



**దోమ, మార్చి 22 (అక్షర వెలుగు):** మండల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన 39 మందికి రూ 39,04,524 లక్షల రూపాయల విలువైన చెక్కులను మంగళవారం దోమ మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో లబ్ధిదారులకు అందచేసిన స్థానిక ఎమ్మెల్యే గౌరవ కొప్పుల మహేష్ రెడ్డి ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ.కల్యాణ లక్ష్మి పథకం పేద ప్రజలకు వరంలాంటిదని, అమ్మాయిల పెళ్లిళ్లు తల్లిదండ్రులకు భారం కాకూడదని సీఎం కేసీఆర్ కుటుంబ పెద్దగా కల్యాణలక్ష్మి పథకం ప్రవేశపెట్టారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దోమ మండల ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు, లబ్ది దారులు, తదితరులు పాల్గొన్నారు..

# కాంగ్రెస్ పార్టీ కార్యకర్తకు సన్మానం

## ప్రతి కార్యకర్తకు సభ్యత్వనమోదు చేయించాలి మండల అధ్యక్షులు విజయ్ కుమార్ రెడ్డి



**దోమ, మార్చి 22 (అక్షర వెలుగు):** కాంగ్రెస్ పార్టీ నుంచి ఐదు వందలకు పైగా కాంగ్రెస్ సభ్యత్వం పూర్తి చేసినందుకు బోంపల్లి గ్రామానికి చెందిన రాములు ను పరిగి ,డీసీసీ అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి గారు తన నివాసంలో సన్మానం చెయ్యడం జరిగింది. ఈ కార్యక్రమంలో దోమ మండల అధ్యక్షులు విజయ్ కుమార్ రెడ్డి ,ముద్దం బాల్ రాజు, టి శ్రీను ,వెంకట్ నేనావత్ , డి వెంకటయ్య , ఎమ్ శ్రీనివాస్ ,కుర్వ రమేష్ తదితరులు పాల్గొన్నారు..

# రెండు నెలల పాప మైక్రోవేవ్ ఓవెన్‌లో శవమైంది



**న్యూఢిల్లీ, మార్చి 22 (అక్షర వెలుగు):** దక్షిణ ఢిల్లీలోని చిరాగ్ డిల్లీ ప్రాంతంలో సోమవారం రెండు నెలల పాప మైక్రోవేవ్ ఓవెన్‌లో శవమై కనిపించిందని పోలీసులు తెలిపారు. రెండు నెలల పసికందు మృతి చెందినట్లు పోలీసులకు సాయంత్రం 5 గంటల సమయంలో ఆసుపత్రి నుంచి సమాచారం అందిందని డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ (సౌత్) బెనిటా మేరీ జైకర్ తెలిపారు. ఓవెన్‌లో పసికందును పొరుగువారు గమనించారని ఆమె తెలిపారు. ఈ ఘటనపై అన్ని కోణాల్లో దర్యాప్తు జరుపుతున్నామని, గుర్తు తెలియని వ్యక్తులపై హత్య కేసు నమోదు చేస్తున్నామని జైకర్ తెలిపారు. ఇప్పటి వరకు ఎవరినీ అరెస్టు చేయలేదని, సంబంధిత ప్రతి ఒక్కరినీ పరిశీలిస్తున్నామని ఆమె తెలిపారు. సీనియర్ పోలీసు అధికారి ప్రకారం, ఈ సంఘటనలో పిల్లల తల్లి ప్రధాన నిందితురాలు.ఆమెను పోలీస్ స్టేషన్‌లో విచారిస్తున్నారు మరియు తదుపరి విచారణ జరుగుతోందని అధికారి తెలిపారు. సంఘటన జరిగిన సమయంలో, పిల్లల తండ్రి అతను నడుపుతున్న డిపార్ట్‌మెంటల్ స్టోర్‌లో ఉన్నాడని మరియు వారి ఇంటికి సమీపంలో ఉన్నాడని. పొరుగువాడు విలేకరులతో చెప్పాడు. లో తోపులాటతో మేల్కొన్నాడుపిల్లల తల్లి ఇంటి లోపల తాళం వేసి ఉండటంతో పెరిగిన ప్రాంతం. మేము అద్దాలు పగలగొట్టి గదిలోకి ప్రవేశించాము. లోపల అపస్మారక స్థితిలో పడి ఉన్న మహిళను మరియు పిల్లవాడు కనిపించకుండా పోయిందని మేము కనుగొన్నాము. మేము ఆ ప్రాంతమంతా తనిఖీ చేసాము, కాని శిశువు కనుగొనబడలేదు. తరువాత, మరో ఇద్దరు-ముగ్గురు వ్యక్తులు వచ్చారు మరియు వారు ఓవెన్ ఉంచిన గదిని తనిఖీ చేయగా, వారు లోపల పిల్లవాడిని కనుగొన్నారని ఇరుగుపొరుగు చెప్పారు. మరికొందరు పొరుగువారు మాట్లాడుతూ, కొంత సేపు ఆ ప్రాంతాన్ని పరిశోధించిన తరువాత, వారిలో కొందరు ఇంటి టెర్రస్కు చేరుకున్నారు. , అక్కడ వారు బోల్ట్ చేయని గదిని కనుగొన్నారు. వారుగదిలోకి ప్రవేశించి, మైక్రోవేవ్ మైక్రోవేవ్ ఓవెన్‌లో చిన్నారి కనిపించిందని, వారు సంఘటన గురించి పోలీసులకు సమాచారం అందించారని ఆయన చెప్పారు

# ఎంఐఎం మద్దతుతో మేయరైన రవీందర్ సింగ్ మస్జిద్ స్టలంపై బహిరంగ చర్చకు సిద్ధమా..?



- తప్పుడు ప్రచారం చేసి అపోహలు సృష్టించి కుట్ర చేయడం రవీందర్ సింగ్ కు వెన్నతో పెట్టిన విద్య
- మున్సిపల్ స్థలాన్నీ కబ్జా చేసి అక్రమంగా షట్టర్ నిర్మిస్తే మున్సిపల్ అధికారులు కూల్చేసిన విషయం మర్చిపోయావా..?
- 2.23 ఎకరాల మార్కెట్ స్థలం ముమ్మాటికి అదాలత్ మస్జిద్ దే...
- అసదుద్దీన్ ఒవైసీనీ విమర్శించే స్థాయా నీది నోరు జారితే నీ కబ్జాలు- అక్రమాల చిట్టా విప్పుతాం జాగ్రత్త
- మాజీ డిప్యూటీ మేయర్..అదాలత్ మస్జిద్ కమిటీ అధ్యక్షుడు అబ్బాస్ సమి ఘాటైన విమర్శలు

**కరీంనగర్, మార్చి 22( అక్షర వెలుగు):** అవినీతి, అక్రమాలు, కబ్జాలకు కేరాఫ్ అడ్రస్ టిఆర్ఎస్ కార్పొరేటర్..మాజీ మేయర్ సర్దార్ రవీందర్ సింగ్ అని..ఇతడు ఏ పార్టీలో ఉన్నా..ఏ పదవిలో ఉన్నా వర్గ రాజకీయాలు చేయడం, లేదంటే బ్లాక్ మెయిల్ రాజకీయాలు చేయడం, ప్రజల్లో సానుభూతి పొందాలని, వ్యతిరేక వర్గం పై ప్రజల్లో తప్పుడు ప్రచారం, అపోహలు సృష్టించడం రవీందర్ సింగ్ కు వెన్నతో పెట్టిన విద్య అని..ఈయన చరిత్ర నగర మేధావులు, అధికారులు, రాజకీయ పార్టీల నాయకులకు పూర్తిస్థాయిలో తెలుసునని ఎంఐఎం పార్టీ నేత..మాజీ డిప్యూటీ మేయర్, అదాలత్ మస్జిద్ కమిటీ అధ్యక్షుడు మహమ్మద్ అబ్బాస్ సమి ఘాటైన విమర్శలు చేశారు. మంగళవారం నగరంలో ప్రెస్ భవన్ లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో అబ్బాస్ సమి మాట్లాడుతూ..రవీందర్ సింగ్ తెలంగాణ స్వరాష్ట్రం లో మేయర్ అయ్యాడంటే అది ఎంఐఎం పార్టీ భిక్ష అని..ఆనాడు ఎంఐఎం మద్దతు ఇవ్వకుంటే సర్దార్ మేయర్ అయ్యేవాడా గుండె మీద చెయ్యి వేసుకొని ఆలోచించుకోవాలని సూచించారు. రాజకీయాల్లో అసదుద్దీన్ ఒవైసీ స్థాయి ఏమిటో, నీ స్థాయి ఎక్కడో ఒకసారి రవీందర్ సింగ్ ఆత్మ పరిశీలన చేసుకోవాలని కోరారు. ఆల్రెడీ నువ్వు టిఆర్ఎస్ లో ఫెయిల్ అయ్యావు, నీకు ఇతర పార్టీలో స్థానం లేదు..కాబట్టి సానుభూతి పొందడం కోసం తమ అధినేతఉత్తమ పార్లమెంటేరియన్ అవార్డు గ్రహీత అసదుద్దీన్ ఒవైసీపై, ఎంఐఎం పార్టీపై అవాకులు చెవాకులు పేల్చడం మానుకోవాలని లేని పక్షంలో నీ కబ్జాలు, అవినీతి, అక్రమాల చిట్టా విప్పుతామని నోరు జాగ్రత్త అని హెచ్చరించారు. మున్సిపల్ స్థలాన్నీ కబ్జా చేసి అందులో షట్టర్ వేస్తే మున్సిపల్ అధికారులు కూలగొట్టినా నీ చరిత్ర నగర ప్రజలు మర్చిపోలేదన్నారు. 2.23 ఎకరాల భూమి అదాలత్ మస్జిద్ కమిటీదే నన్నారు. ఈ స్థలం పై మున్సిపల్ కార్పోరేషన్ కు ఎలాంటి హక్కు లేదన్నారు. అదాలత్ మస్జిద్ కాంప్లెక్స్ 22 షట్టర్ లలో 11 మంది హిందూ సోదరులు ఉన్నారు తెలుసుకోవాలన్నారు. మస్జిద్ స్థలంపై హైకోర్టు లో గెలిచామని సర్దార్ తప్పుడు ప్రచారం చేస్తున్నాడని ఇది ముమ్మాటికీ అబద్ధమని, దీనిపై సర్దార్ బహిరంగ చర్చకు రావాలని, తాము సిద్ధమని, తేదీ, వేదిక, సమయం ఖరారు చేయాలని సవాల్ విసిరారు. హిందూ.. ముస్లిం అని ప్రజల్లో రవీందర్ సింగ్ విద్వేషాలు రెచ్చగొడుతున్నాడని ఆరోపించారు. ఈ సమావేశంలో ఎంఐఎం పట్టణ అధ్యక్షుడు గులాం అహ్మద్, కార్పొరేటర్లు బర్కత్ అలీ, శర్ఫుద్దీన్, ఆతిన, అలిబాబా, అజహర్ దబీర్, నాయకులు మొయిజుద్దీన్ ఖాద్రి, ఖమరుద్దీన్, వాజిద్ ఖాన్, అదాలత్ మస్జిద్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# అక్రమంగా మైనింగ్ తెల్లరాయిని తరలిస్తున్న యాజమాన్యం పైన చర్యలు తీసుకోవాలి

## సిపిఐ డివిజన్ కార్యదర్శి పీర్ మొహమ్మద్




**దోమ, మార్చి 22 (అక్షర వెలుగు):** బుద్లాపూర్ గ్రామ పరిధిలో అక్రమంగా మైనింగ్ తెల్లరాయిని తీయడం కోసం మట్టి అంత తవ్వి పెద్ద పెద్ద గుంతలు తీసి మట్టి అంతా రైతుల పొలాల్లో పోస్తున్నారు. అక్కడ పంటపొలాల్లో పని చేస్తున్న కూలీలకు దుమ్ము ధూళి వచ్చి ఆరోగ్యాలు పాడవుతున్నాయి. పెద్ద పెద్ద లారీ లో మట్టి తరలించడం వలన పంట పొలాల్లో మట్టి పడి పంటలు నాశనం అవుతున్నాయి. సంబంధించిన అధికారులు ప్రజా ప్రతినిధులు మామూలు తీసుకొని చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారు. తెల్ల రాయిని టిప్పర్ లోడ్ చేసుకొని అర్ధరాత్రి సమయంలో గుట్టుచప్పుడు కాకుండా కోట్లల్లో వ్యాపారం చేస్తున్నారు. కావున అక్రమంగా మైనింగ్ చేస్తున్న యజమాన్యం పైనా సంబంధించిన అధికారులపైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సిపిఐ డివిజన్ కార్యదర్శి పీర్ మహమ్మద్ (డి హెచ్ పి ఎస్) దళిత హక్కుల పోరాట సమితి జిల్లా కో కన్వీనర్ ఎం వెంకటేష్ డిమాండ్ చేశారు మరియు నాయకులు శ్రీశైలం చందు తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు ఉచిత వైద్యానికై మెడికల్ అటెండెన్స్ బుక్కుల అందజేత

## ముఖ్య అతిథిగా పీకే ఓసి ప్రాజెక్టు అధికారి తాళ్లపల్లి లక్ష్మీపతి గౌడ్



**భద్రాద్రి కొత్తగూడెం, మార్చి22 (అక్షర వెలుగు):** సింగరేణి కాలరీస్ మణుగూరు ఏరియా ప్రకాశం ఖని ఓపెన్ కాస్ట్ రెండో గని లో పనిచేస్తున్న ప్రైవేటు కన్వీనేన్స్ బస్సు డ్రైవర్లకు , భారీ యంత్రాల వాషింగ్ ప్లాంట్ కాంట్రాక్ట్ కార్మికులకు, ఆయిల్ బ్యాలెన్స్ లోడింగ్ అన్ లోడింగ్ కాంట్రాక్ట్ కార్మికులకు, భారీ యంత్రాల ట్రాక్ క్లీనింగ్ కాంట్రాక్ట్ కార్మికులకు పీకే ఓసి సింగరేణి యాజమాన్యం ఆధ్వర్యంలో సింగరేణిలో ఉచిత వైద్యానికై మెడికల్ అటెండెన్స్ బుక్ లు అందజేశారు, పీకే ఓసి ప్రాజెక్ట్ అధికారి శ్రీ తాళ్లపల్లి లక్ష్మీపతి గౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు మెడికల్ అటెండేన్స్ బుక్కుల ప్రాధాన్యత వాటి పరిధి గురించి కార్మికులకు వివరించారు, కాంట్రాక్టర్లు మారిన వెంటనే సంబంధిత వివరాలను వైద్య పుస్తకంలో పొందు పరచాలని కూడా తెలిపారు, సింగరేణి పర్మినెంట్ కార్మికులు , కాంట్రాక్ట్ కార్మికులకు సంబంధించిన సంక్షేమం, పిఎఫ్ నామిని మార్పులు చేర్పులు విషయంలో పీకే ఓసి సంక్షేమ విభాగం పనితీరును ఆయన అభినందించారు, ఈ కార్యక్రమంలో గని మేనేజర్ దండమూడి రాంబాబు, రక్షణ అధికారి ఎం లింగబాబు, కళ్యాణ్ రామ్, సీనియర్ పి ఓ ఎండి మదార్ సాహెబ్, టీబీజీకేఎస్ గుర్తింపు సంఘం ఏరియా ఉపాధ్యక్షులు వి ప్రభాకర్ రావు, షేక్ అబ్దుల్ రవూఫ్, కాపా శివాజీ, సిహెచ్ అశోక్ ఎస్ ఓ పి సమన్వయకర్త ఎస్ డి. నాసర్ పాషా కాంట్రాక్ట్ కార్మికుల సూపర్వైజర్ మాలోత్ రవి, ప్రైవేట్ బస్సు డ్రైవర్ బిక్షం,కాంట్రాక్ట్ కార్మికులు సామ్యేలు, కన్నా, రాజు, చారి, ఖాదర్ బాబు నాగేశ్వరరావు, సాగర్, చిరంజీవి , ప్రసాదు, కృష్ణయ్య, తిరుపతి తదితరులు పాల్గొన్నారు

# ఎస్సారెస్పీ స్థలం ఎల్ఎండిలో మెడికల్ కళాశాల నిర్మించాలి

## మంత్రి గంగులకు..ఎమ్మెల్యే రసమయికి టిఆర్ఎస్ నేత అస్మత్ అలీ విజ్ఞప్తి...



కరీంనగర్

**తిమ్మాపూర్, మార్చి 22 (అక్షర వెలుగు):** సీఎం కేసీఆర్ ప్రతిష్టాత్మకంగా మంజూరు చేసిన మెడికల్ కాలేజ్ ను నగరశివారు లోని,సకల జనులందరికీ అనువైన, అను కూల ప్రాంతమైన ఎల్ ఎండి మహాత్మా నగర్ లోని విశాలమైన ఎస్సారెస్పీ స్థలంలో నిర్మించేలా చొరవ తీసుకోవాలని టిఆర్ఎస్ సీనియర్ నాయకుడు మీర్జా అస్మత్ అలిబేగ్, జిల్లా మంత్రి గంగుల కమలాకర్ ను, ఎమ్మెల్యే రసమయిని కోరారు. మంగళవారం అస్మత్ ఎల్ఎండి లో మాట్లాడుతూ కరీంనగర్ జిల్లా కు మెడికల్ కాలేజ్ మంజూరు చేసిన సీఎం కేసీఆర్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఎల్ఎండి క్వార్టర్స్ నిరుపయోగంగా ఉన్నాయని, విశాలమైన 20 ఎకరాలకు పైగా స్థలం ఉందని, ఉమ్మడి జిల్లా నలుమూలల నుండి వచ్చే వారికి రవాణా పరంగా, నగరానికి దగ్గరగా, ఆహ్లాదకరమైన వాతావరణంలో, హైదరాబాద్ రోడ్ లో అన్ని రకాలుగా అనుకూలంగా, అన్ని వర్గాలకు ఆమోదయోగ్యంగా ఉంటుందని తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఎకరాల కొద్దీ స్థలం నిరుపయోగంగా ఉందని అట్టి స్థలాన్ని ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాడానికి ఆలోచన చేయాలని మంత్రి గంగులను, ఎమ్మెల్యే రసమయిని కోరారు.

# నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో ఘనంగా వరల్డ్ వాటర్ డే దినోత్సవ వేడుకలు

## మానేరు వంతెన వాటర్ పైలాన్ వద్ద ప్రతిజ్ఞ చేసిన నగరపాలక సంస్థ అధికారులు.




**కరీంనగర్, మార్చి 22 (అక్షర వెలుగు):** ప్రతి బొట్టును ఒడిసి పట్టి భూగర్భ జలాలను పెంచాలి. సకల జీవ రాశుల మనుగడకు జల వనరులే ప్రాణా ధార మంటూ నగరపాలక సంస్థ అధికారులన్నారు. వరల్డ్ వాటర్ డే సందర్భంగా కరీంనగర్ లో నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో జల దినోత్సవ వేడులు జరిగాయి. నగరంలోని మానేరు వంతెన పై ఉన్న మంచి నీటి సరఫరా పైలాన్ వద్ద మంగళవారం రోజు నగరపాలక సంస్థ ఇంజనీరింగ్ మరియు ఇతర విభాగాల అధికారులు సిబ్బంది జల సంరక్షణ ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా ప్రతి జీవరాశీకి నీరు ప్రాణాధార మని ప్రతి నీటి బిందువు నా ఆత్మబంధువుగా బావించి నీటి పొదుపులో బాగస్వాములు అవతామని ప్రతిజ్ఞలో తెలిపారు. బావి తరాల భవిష్యత్ కోసం జల సంరక్షణకు నా వంతు కృషి చేస్తామన్నారు. ఇంటి ఆవరణలో ఇంకుడు గుంత ఏర్పాటు చేసి వర్షపు నీటిని ఒడిసి పట్టి భూగర్భ జలాలా పెరుగే విధంగా కృషి చేస్తామన్నారు. నగర వ్యాప్తంగా ప్రతి ఇంటికి ఒక ఇంకుడు గుంత ఏర్పాటు చేస్కోవాలని... నీటి బొట్టును ఒడిసి పట్టాలని పిలుపు నిచ్చారు. నగరపాలక సంస్థ ద్వారా అందిస్తున్న ప్రతి రోజు మంచి నీటి సరఫరాలో నగర ప్రజలు నీటిని వృదా చేయకుండ పొదుపుగా వాడుకోవాలని ఇంజనీరింగ్ సిబ్బంది తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఈ నాగమల్లేశ్వర్ రావు, డీఈలు ఓం ప్రకాష్, వెంకటేశ్వర్లు, లక్ష్మారెడ్డి, ఏఈలు గంగాధర్, వాణీ, ఘఫూర్, ఎన్విరాల్ మెంట్ ఇంజనీర్ స్వామీ, జవాన్ శ్రీనివాస్, మరియు సిబ్బంది పాల్గొన్నారు

# బిజెపి సర్కార్ ఎత్తులను చిత్తు చేద్దాం

## హిందూ మజ్దూర్ సభ (హెచ్ఎంఎస్) మందమర్రి ఏరియా ఉపాధ్యక్షులు పార్వతీ రాజిరెడ్డి పిలుపు



**మందమర్రి, మార్చి 22 (అక్షర వెలుగు):** దేశంలోని కార్మిక సంఘాలు ఇచ్చిన మార్చి 28, 29 రెండు రోజుల దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేసి, బిజెపి సర్కార్ ఎత్తులను చిత్తు చేద్దామని హిందూ మజ్దూర్ సభ (హెచ్ఎంఎస్) మందమర్రి ఏరియా ఉపాధ్యక్షులు పార్వతీ రాజిరెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం మందమర్రి పట్టణంలో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, మార్చి 28, 29 న నిర్వహించ తలపెట్టిన దేశవ్యాప్త సమ్మెను బిఎంఎస్ మినహా అన్ని కార్మిక కార్మిక సంఘాలు బలపరుస్తున్నాయని, సింగరేణి కార్మికులు అందరూ సమ్మెలో పాల్గొని, సమ్మెను జయప్రదం చేయాలని కోరారు. గతంలో సైతం అనేక సమ్మెలు,నిరసన కార్యక్రమాలు నిర్వహించిన కేంద్ర ప్రభుత్వ విధానంలో ఏమాత్రం మార్పు రానందున సమ్మె అనివార్యమైందని పేర్కొన్నారు. బడా పారిశ్రామిక వేత్తల అభివృద్ధే లక్ష్యంగా బిజెపి ప్రభుత్వం పని చేస్తూ, లాభాల్లో నడుస్తున్న ప్రభుత్వ రంగ పరిశ్రమలు అన్నింటిని ప్రైవేట్ పరం చేస్తు, ఆదానీ, అంబానీ లాంటి కొంతమంది బడా పారిశ్రామికవేత్తలకు ప్రయోజనాల కొరకు పాకులాడటమే తప్ప వందల కోట్ల ప్రజల సంక్షేమాన్ని బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం గాలికి వదిలేసిందని ఘాటుగా ఆరోపించారు. మోడీ ప్రభుత్వం గద్దెనెక్కిన పాపానికి దేశ ప్రజల్ని బానిసలుగా మార్చడమే పరమావధిగా బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం పని చేస్తుందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎంఎస్ జిల్లా అధ్యక్షులు వెల్ది సుదర్శన్, జిల్లా కార్యదర్శి బుంగ సురేందర్, ఏరియా కార్యదర్శి ఎర్ర శ్రీనివాస్ రెడ్డి, నాయకులు దుర్గం లక్ష్మణ్, నోముల లక్ష్మణ్, కే నవీన్, సంజీవ్ కుమార్, ఏ సత్తన్న, జి తిరుపతి, జి ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

జనం కోసం - మన అక్షరం
అక్షర వెలుగు
www.aksharavelugu.com తెలుగు దిన పత్రిక

## స్విమ్మింగ్ పూల్ కోచ్ కొరకు దరఖాస్తుల ఆహ్వానం

**మందమర్రి, మార్చి 22 (అక్షర వెలుగు):** సింగరేణి సంస్థ మందమర్రి ఏరియాలోని రామకృష్ణాపూర్ స్విమ్మింగ్ పూల్, మందమర్రి పట్టణంలోని సిఈఆర్ క్లబ్ స్విమ్మింగ్ పూల్ లో కోచ్ గా పని చేయుటకు లైఫ్ సేవింగ్ సర్టిఫికెట్స్ కలిగిన సింగరేణి ఉద్యోగుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు మందమర్రి ఏరియా పర్సనల్ మేనేజర్ ఎస్ వరప్రసాద్ మంగళవారం ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆసక్తిగల ఉద్యోగులు దరఖాస్తుతో పాటు, సింగరేణి సంస్థ ఐడెంటి కార్డ్, లైఫ్ సేవింగ్స్ సర్టిఫికెట్ లను జత చేసి, మార్చి 26 లోపు ఏరియా లోని పర్సనల్ విభాగంలోని డబ్ల్యూపిఎస్ అండ్ జిఎ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ సీనియర్ పిఓ కి అందజేయాలని సూచించారు.

## అక్రమంగా నిల్వ ఉంచిన పీడీఎస్ బియ్యం పట్టివేత



**మందమర్రి, మార్చి 22 (అక్షర వెలుగు):** మందమర్రి పట్టణంలోని విద్యానగర్ లో అక్రమంగా నిల్వ ఉంచిన పిడిఎస్ బియ్యాన్ని మండల తహసీల్దార్ సంపతి శ్రీనివాస్, పట్టణ టాస్కోర్స్ సిబ్బంది పట్టుకున్నారు. ఈ సందర్భంగా మండల తహశీల్దార్ సంపతి శ్రీనివాస్ మాట్లాడుతూ, మందమర్రి పట్టణం లోని విద్యానగర్ ప్రాంతానికి ఆటో ద్వారా పిడిఎస్ బియ్యాన్ని రవాణా చేస్తు, నిల్వ ఉంచుతున్నారనే అందిన విశ్వశనీయ సమాచారం మేరకు, దాడి చేసి ఆటో ను, గోదాముల్లో సుమారు 168 బ్యాగులో సుమారు 70 క్వింటాల పిడిఎస్ బియ్యాన్ని నిల్వ ఉంచడం గుర్తించి, బియ్యాన్ని, ఆటో ను స్వాధీనం చేసుకోవడం జరిగిందని తెలిపారు. దీనికి బాధ్యులపై చర్యలు తీసుకోవడంతోపాటు పట్టణంలో మరి కొన్ని ప్రాంతాలలో ఇదేవిధంగా పీడీఎస్ బియ్యం అక్రమ రవాణా జరుగుతుందని గుర్తించడం జరిగిందని, విస్తృతంగా తనిఖీలు నిర్వహించి, వారిపై సైతం తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

## ఎస్ఎఫ్ఐ జిల్లా 3వ మహాసభ కరపత్రాల విడుదల

- ఎస్ఎఫ్ఐ జెండా విద్యార్థులకు అండ
- విద్యరంగా సమస్యల పరిష్కారమే ద్యేయంగా ఎస్ఎఫ్ఐ నిరంతరం పోరాటం




**మంచిర్యాల, మార్చి 22 (అక్షర వెలుగు):** మంచిర్యాల జిల్లా కేంద్రంలోని ఎస్ఎఫ్ఐ కార్యాలయం ఎస్ఎఫ్ఐ జిల్లా 3వ మహాసభల కరపత్రలు విడుదల చేశాను. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షకార్యదర్శులు మాట్లాడుతూ, దేశంలో కేంద్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత జాతీయ నూతన విద్య విధానం పేరుతో ప్రభుత్వ విద్య వ్యవస్థను కాషాయీకారణగా మార్చే కుట్ర పన్నుతుంది. ముక్యంగా విద్యాలయాలాకు కేంద్ర బిందువుగా ఉన్న యూనివర్సిటీలలో మతోన్మాదన్ని పెంచే ప్రయత్నం చేస్తూ, ప్రశ్నించిన విద్యార్తులపై, నాయకులపై దాడులు చేస్తున్నారని అన్నారు. యూనివర్సిటీలల్లో మత ఘర్షణలు రేపుతుంది. ఇది ఇలా ఉంటే రాష్ట్రంలోని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వ విద్య సంస్థలను నిర్వీర్యం చేసే పనిలో ఉందిని, దీనికి నిదర్శనమే ఈ మధ్యలో అసెంబ్లీ సమావేశాల్లో విద్య రంగానికి తక్కువ బడ్జెట్ కేటాయించి విద్య రంగాన్ని నాశనం చేస్తుందని ఆరోపించారు. తెలంగాణ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయలేదని, విద్యార్థుల చదువులు పూర్తయ్యే సరికి వచ్చిన సంవత్సరలు గడిచిన పేద విద్యార్థులకు ప్రభుత్వం అందించే ఫీజు రియాంబర్స్ మెంటు, స్కాలర్ షిప్ విడుదల చేయకపోవడంతో లక్షల మంది విద్యార్థులు డ్రా పౌట్ గా మారుతున్నారు. వెంటనే పెండింగ్ లో ఉన్న ఫీజు రియంబెర్స్ మెంటు, స్కాలర్ షిప్ వెంటనే విడుదల చేయాలని, అదే విదంగా ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే పేద విద్యార్థులకు మెస్ చార్జీలు పెంచాలని డిమాండ్ చేశారు. సంక్షేమ హాస్టల్ విద్యార్థుల పరిస్థితి అగమ్య గొచరంగా మారిందని, స్వంత భవనాలు లేక అద్దె భవనాల్లో కొనసాగుతున్నాయని, జిల్లాలో మెడికల్ కళాశాల నిర్మాణాన్ని నాణ్యతగా వెంటనే నిర్మించాలని, రాష్ట్రంలోని, జిల్లాలోని విద్యరంగంలో నెలకొన్న సమస్యలు పరిష్కరించుకునే విదంగా ఈ మహాసభలు ఉపయోగపడనున్నాయని, కావున జిల్లాలోని అభ్యుదయ వాదులు, మేధావులు, వ్యాపార వేత్తలు, రాజకీయ పార్టీలు, ఇతర ప్రజా సంఘాల నాయకులు ఎస్ఎఫ్ఐ విద్యార్థి ఉద్యమాలకు ఆర్థిక, హార్థిక సహాయ సహకారాలు అందించగలరని, ఈ మహాసభల్లో విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చెయ్యాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు శ్రీకాంత్, పవన్ కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

## బ్యాంకులో నగదు, ఆభరణాల భద్రత పై భరోసా కల్పించలి




**మంచిర్యాల, మార్చి 22 (అక్షర వెలుగు):** బ్యాంకులో నగదు, ఆభరణాల భద్రత పై బ్యాంక్ ఖాతాదారులకు భరోసా కల్పించాలని బెల్లంపల్లి ఏసిపి ఎడ్ల మహేష్ సూచించారు. రామగుండం పోలీస్ కమీషనరేట్ పరిధిలోని బెల్లంపల్లి సబ్ డివిజన్ పోలీస్ ఆధ్వర్యంలో మంగళవారం బెల్లంపల్లి పట్టణంలో బెల్లంపల్లి సబ్ డివిజన్ పరిధిలోని బ్యాంకుల మేనేజర్ లకు, సిబ్బందికి బ్యాంకులో భద్రత పై బెల్లంపల్లి ఏసీపీ మహేష్ అవగాహన సదస్సు నిర్వహించి బ్యాంక్ మేనేజర్ లకు, సిబ్బందికి ఆయన పలు సూచనలు సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బ్యాంకుల పట్ల భద్రత గురించి ప్రజల్లో ఆత్మస్థైర్యం పెంపొందించేందుకు బ్యాంక్ సిబ్బంది సైతం అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలన్నారు. బ్యాంక్ లోపల, బయట, పరిసరాలు స్పష్టంగా కనిపించేలా సీసీ కెమెరాలు తప్పక అమర్చుకోవాలని, వీటికి మూడు నెలల బ్యాక్ అప్ ఉండాలే, నాణ్యమైన, రాత్రి పూట దృశ్యాలను చిత్రీకరించే నైట్ విజన్ కెమెరాలను ఏర్పాటు చేయాలని తెలిపారు. సెన్సర్‌తో కూడిన అలారమ్ సిస్టమ్‌ను అమర్చుకోవాలని, వాటి పనితీరు పై సైతం ప్రతిరోజు పర్యవేక్షించాలన్నారు. ప్రతి బ్యాంక్, ఏటిఎం ల వద్ద రెండు షిఫ్టులలో సెక్యూరిటీ గార్డులను ఏర్పాటు చేసుకోవాలని, సెక్యూరిటీ గార్డులు నిరంతరం అప్రమత్తంగా ఉండి, అనుమానాస్పద వ్యక్తులు కనిపించినప్పుడు పోలీసులకు సందేశం పంపి, అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనే విధంగా సెక్యూరిటీ గార్డులు శిక్షణ పొంది ఉండాలని తెలిపారు. బ్యాంకులు తెరుచు, మూసివేయు సమయంలో, తరువాత అనుమానిత వ్యక్తులు బ్యాంక్ పరిసరా ప్రాంతంలో సంచారిస్తున్నట్లు అనుమానం వచ్చిన, ఏదైనా సమస్య వచ్చిన, అత్యవసర సమయాల్లో తక్షణమే పోలీసు శాఖకు సమాచారం అందించాలని సూచించారు. నగదు,బంగారు ఆభరణాలు బ్యాంక్‌లో భద్రపరిచినప్పుడు వాటికి ఏ విధంగా భద్రతా చర్యలు తీసుకోవాలనే విషయంపై రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బిఐ) కొన్ని మార్గదర్శకాలను జారీ చేసిందని, ఆర్‌బిఐ మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటించాలని తెలిపారు. ప్రతిరోజు రాత్రి సమయంలో పోలీసులు వచ్చి తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని, అట్టి తనిఖీ సమయంలో సెక్యూరిటీ గార్డు అక్కడ అందుబాటులో ఉండాలని, లేనిపక్షంలో మరుసటి రోజున బ్యాంక్ సిబ్బంది వారికి తెలియజేస్తామన్నారు.బ్యాంకు లోపల స్ట్రాంగ్ రూంలలో తరుచు తనిఖీ చేస్తూ ఉండాలని, ప్రజలు ఎంతో కష్టపడి సంపాదించిన డబ్బు, బంగారం, ఇతర వస్తువులు నమ్మకంతో బ్యాంకులలో దాచుకోవడం జరుగుతుందని, వారి నమ్మకాన్ని కాపాడవలసిన బాధ్యత బ్యాంకు అధికారులపైన, పోలీసుల పైన ఎంతైనా ఉన్నదని, సమన్వయంతో పని చేస్తూ, ప్రజల నమ్మకాన్ని పొందాలని బ్యాంకు మేనేజర్ లకు, సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి టౌన్ ఇన్స్పెక్టర్ రాజు, బెల్లంపల్లి రూరల్ ఇన్స్పెక్టర్ బాబు రావు, మందమర్రి సర్కిల్ ఇన్స్పెక్టర్ ప్రమోద్ రావు, బ్యాంక్ మేనేజర్లు, బ్యాంక్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణిని కాపాడుకునేందుకు ఎంతటి పోరాటానికైనా సిద్ధం



**మందమర్రి, మార్చి 22 (అక్షర వెలుగు):** సింగరేణి సంస్థలో గుర్తింపు సంఘంగా టీబీజీకేఎస్ యూనియన్ గెలిచిన నాటినుండి సంస్థల్లో రాజకీయ జోక్యం విప రీతంగా పెరిగిపోయిందని, కొంత మంది సింగరేణి అధికారులు ప్రభుత్వానికి తొత్తులుగా మారి, వారి ఏజెంట్లుగా వ్యవహరిస్తూ, సంస్థకు నష్టం చేకూర్చడంలో ముఖ్య పాత్ర పోషిస్తున్నారని, సంస్థను కాపాడుకు నేందుకు ఎంతటి పోరాటానికైనా ఐఎన్టియుసి సిద్ధమని సింగరేణి కోల్ మైన్స్ లేబర్ యూనియన్ (ఐఎన్టియుసి) సెక్రటరీ జనరల్ బి జనక్ ప్రసాద్ పేర్కొన్నారు. ఐఎన్టియుసి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రణభేరి యాత్రలో భాగంగా రెండవ రోజు మంగళవారం మందమర్రి ఏరియాలోని కేకే 5,ఆర్కే 1ఏ గనులపై యాత్రను నిర్వహించారు. ఈ సందర్భంగా మందమర్రి పట్టణంలోని ఐఎన్టియుసి కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, సింగరేణి సంస్థ ప్రైవేటీకరణకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్న ప్రయత్నాలను వ్యతిరేకిస్తూ, సింగరేణి సంస్థ పరిరక్షణ కొరకే ఐఎన్టియుసి ఆధ్వర్యంలో రణభేరి యాత్రను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో బ్యాంకులు, రైల్వేలు, బొగ్గు గనులను తదితర అనేక పరిశ్రమలను జాతీయం చేసి, ప్రభుత్వ రంగ సంస్థలు నెలకొల్పి, కోట్లాది మంది ప్రజలకు ఉపాధి కల్పిస్తే, ప్రస్తుతం కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేసి, ఆదాని, అంబానీలకు దేశ సంపదను దారాదత్తం చేసే లక్ష్యంగా పని చేస్తుందని, కేంద్ర ప్రభుత్వ విధానాలకు రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా వత్తాసు పలుకుతుందని ఆరోపించారు. సింగరేణి కార్మికులు అనేక సమస్యలు ఎదుర్కొంటూ దినదినగండంగా ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని పని చేస్తుంటే గుర్తింపు సంఘమైన టీబీజీకేఎస్ నాయకులు మాత్రం తమ స్వార్థ ప్రయోజనాల కొరకు, పైరవీలకే పరిమితం అయ్యారని ఘాటుగా విమర్శించారు. కార్మిక వర్గానికి జరుగుతున్న అన్యాయం, కార్మికుల హక్కుల కోసం పోరాటం చేసిన దాఖలాలు లేని టీబీజీకేఎస్ నేతలు మహిళా ఉద్యోగుల పై మాత్రం అరాచకాలకు పాల్పడుతున్నారని ఎద్దేవా చేశారు. సింగరేణి పరిధిలోని నాలుగు బొగ్గు క్షేత్రాల టెండర్ ప్రక్రియను నిలిపి వేయాలని, కార్మికులు సొంతింటి పథకం అమలు చేయాలని తదితర డిమాండ్లతో సింగరేణిలో ప్రస్తుతం ఉన్న పరిస్థితులను కార్మికులకు వివరిస్తూ, వారిని చైతన్య పరుస్తూ, యాత్ర కొనసాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టియుసి కేంద్ర కమిటీ సీనియర్ ఉపాధ్యక్షులు ఎస్ నరసింహారెడ్డి, సిద్ధంశెట్టి రాజమౌళి, కేంద్ర ప్రధాన కార్యదర్శులు పి ధర్మపురి, కాంపల్లి సమ్మయ్య, కేంద్ర కమిటీ ఉపాధ్యక్షులు పి రాజేందర్, కేంద్ర కమిటీ ఆర్గనైజింగ్ కార్యదర్శి రాంశెట్టి నరేందర్, ఆర్జీ 3 ఏరియా ఉపాధ్యక్షులు కోట రవీందర్ రెడ్డి, మందమర్రి ఏరియా ఉపాధ్యక్షులం దేవి భూమయ్య, నాయకులు డాక్టర్ ఎస్ జనార్దన్, డి చంద్రశేఖర్, బత్తుల వేణు, కొమురయ్య, శనిగారపు రాములు, విక్రమోద్దీన్, స్వామి, శ్రీనివాస్, కే బాపు, శ్రావణ్, కిషోర్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

## వి. ఓ. ఏ లకు కనీసవేతనం 26000 ఇవ్వాలి

సి ఐ టి యు శ్రామిక మహిళ పట్టణ కన్వీనర్ మర్లపాటి రేణుక.



**భద్రాద్రి కొత్తగూడెం, మార్చి 22 (అక్షర వెలుగు):** మార్చి 28 29 తేదీల్లో సార్వత్రిక సమ్మె జరుగుతుందని ఈ సమ్మెలో భాగంగా ఐకెపి ఏ పీ ఎం కు వర్కర్స్ తో కలిసి సమ్మె నోటీసు ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా రేణుక మాట్లాడుతూ .వి. ఓ. ఏ. లను సెర్ఫ్ ఉద్యోగులుగా గుర్తించి. గుర్తింపు కార్డులు ఇవ్వాలని ఉద్యోగ భద్రత కల్పించాలని. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కనీసవేతనం 26000/-ఇవ్వాలని . 10 లక్షలు బీమా సౌకర్యం కల్పించాలని. ప్రతి గ్రామ సంఘానికి ల్యాబ్ ట్యాబ్ మరియు నెట్ సౌకర్యం కల్పించాలని ఆమె డిమాండ్ చేశారు. గ్రామ సంఘాల అభివృద్ధిలోనూ మహిళల అభివృద్ధిలోనూ కీలక పాత్ర పోషిస్తు ప్రభుత్వ ప్రచార కార్యక్రమాలు మరియు స్కీములు ముందుకు తీసుకు పోవడం కోసం నిరంతరం కష్టపడి పనిచేస్తున్న .వి.ఓ. ఏ లను కార్మికుల గుర్తించాలని ఆమె డిమాండ్ చేశారు ఇటువంటి అనేక సమస్యలు పరిష్కారం కోసం దేశవ్యాప్తంగా ఈనెల 28 29 జరుగుతున్న కార్మిక సమ్మెను జయప్రదం చేయాలని ఈ సమ్మెలో వి. ఓ. ఏ లు అందరూ పాల్గొనాలని ఆమె పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో వి.ఓ. ఏ. ల యూనియన్ పట్టణ కన్వీనర్ చంద్ర లీల .వెంకటలక్ష్మి. సిహెచ్ రమాదేవి. అనురాధ . తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుడిగా కాసేపు

గొంది గూడెం ఆశ్రమ పాఠశాలను సందర్శించిన తహసీల్దార్ వి. సురేష్ కుమార్



**భద్రాద్రి కొత్తగూడెం, మార్చి22 (అక్షర వెలుగు):** అశ్వాపురం తహసీల్దార్ వి. సురేష్ కుమార్ మంగళవారం ఆశ్రమ పాఠశాలలో ఉపాధ్యాయునిగా అవతారం ఎత్తారు తహసిల్దార్ గొంది గూడెం ఆశ్రమ పాఠశాలను సందర్శించారు. ఈ సందర్శనలో భాగంగా పదవ తరగతి గదిలో ప్రవేశించి విద్యార్థులను పరిచయం చేసుకున్నారు అనంతరం విద్యార్థులను ఉన్న వారి వారి సామర్థ్యాన్ని తహసీల్దార్ ఉపాధ్యాయుడు రూపంలో పరిశీలించారు. ఈ సందర్భంగా బ్లాక్ బోర్డుపై పాఠాలు రాసి విద్యార్థులకు బోధించారు. పాఠ్యాంశాలకు సంబంధించిన పలు విషయాలను బోధించారు త్వరలో జరగనున్న పదవ తరగతి పరీక్షలకు విద్యార్థులు సన్నద్ధం కావాలని తహసీల్దార్ సూచించారు. కుల ఆదాయ ధ్రువీకరణ పత్రాలు ఎలాంటి ఇబ్బంది లేకుండా విద్యార్థులకు ఇస్తామని తహసీల్దార్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ పాఠశాల ఉపాధ్యాయులు జి కృష్ణ రమేష్ తారా సింగ్, అచ్చయ్య, నగేష్, వీరస్వామి తదితరులు పాల్గొన్నారు

## హాస్టల్ విద్యార్థులకు రక్షణ కల్పించాలి, నిందితులను సస్పెండ్ చేసి కఠినంగా శిక్షించాలి

ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి మాదగోని నరేందర్ గౌడ్



**మునుగోడు, మార్చి 22 (అక్షర వెలుగు):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణంలోని మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్‌లో జరుగుతున్న అకృత్యాలను నిలిపివేసి అందుకు పాల్పడుతున్న సెక్యూరిటీ గార్డ్ గౌస్, సాజియాలను సస్పెండ్ చేసి కఠినంగా శిక్షించాలని, విద్యార్థినీలకు సరైన రక్షణ కల్పించాలని బిజెపి ఓ బిసి మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి మాదగోని నరేందర్ గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రకటనలో పేర్కొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. స్కూల్ లోని విద్యార్థినిలకు రక్షణగా ఉండాల్సిన సెక్యూరిటీలు అసభ్యకరంగా ప్రవర్తించి విద్యార్థినులను భయభ్రాంతులకు గురి చేస్తూ చెడుమార్గంలో ప్రయాణించాలని ఒత్తిడి చేస్తూ బెదిరించడం క్షమించరానిది. విద్యార్థినీల పట్ల లైంగికంగా అసభ్యకరంగా వేధింపులకు గురి చేస్తున్న వారిపై, పాఠశాల ప్రిన్సిపాల్ పైన తగిన చర్యలు తీసుకోవాలని బిజెపి ఓ బిసి మోర్చా ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తుంది. మైనారిటీ రెసిడెన్షియల్ విద్యార్థులకు రక్షణ కల్పించకుండా లైంగిక వేధింపులకు, బెదిరింపులకు పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోలేని పక్షంలో బిజెపి ఓబిసి మోర్చా ఆధ్వర్యంలో కార్యక్రమాలు చేపడతామని హెచ్చరిస్తున్నామని ఆయన అన్నారు.

## బిజెపి మైనార్టీ మోర్చా ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం




**ములుగు, మార్చి 22 (అక్షర వెలుగు):** మంగపేట మండల కేంద్రం లో మైనార్టీ మోర్చా జిల్లా అధ్యక్షులు మహ్మద్ యాకుబ్ పాషా ఆధ్వర్యంలో ముస్లిం పేద కుటుంబానికి చెందిన మహ్మద్ మాజీద్ ఇటీవల కాలంలో పరమ వదించగా ఇట్టి విషయాన్ని తెలుసుకొని నిరుపేద కుటుంబానికి తమవంతు ఆర్థిక సహాయం చేయడానికి ముందుకొచ్చి బిజెపి గిరిజన మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి తాటి కృష్ణ చేతుల మీదుగా వారి కుటుంబానికి 50 కేజీల బియ్యం 2000 రూపాయలు అందజేశారు ఈ కార్యక్రమంలో మైనార్టీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి సయ్యద్ నాగూల్ మీరా దళిత మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి గద్దల రఘు మైనార్టీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు మహ్మద్ ఎజాజ్ ఖాన్ మైనార్టీ మోర్చా మండల అధ్యక్షుడు షేక్ అబ్రోజ్ మహిళా మోర్చా మండల అధ్యక్షురాలు ఇంతోదయ స్వప్న మైనార్టీ మోర్చా మండల ప్రధాన కార్యదర్శి సయ్యద్ యాకుబ్ పాషా(చోటు)ముస్లిం పెద్దలు సయ్యద్ లాల్ సయ్యద్ ఖాదర్ షేక్ ఇబ్రహీం షేక్ షకీల్ సయ్యద్ రహేమతు బబ్బు బాబా షేక్ షబీర్ ఖలీల్ షేక్ హరిఫ్ యాకుబ్ తదితరులు పాల్గొన్నారు

## కమ్మరికత్త గ్రామాన్ని సందర్శించిన డిఎస్పి సైదులు టేక్మాల్ ఎస్సై లింగం




**మెదక్, మార్చి 22 (అక్షర వెలుగు):** జిల్లా పోలీస్ ఉన్నతాధికారిణి శ్రీమతి రోహిణి ప్రియదర్శిని గారి సూచనల మేరకు, కమ్యూనిటీ పోలీస్ సిబ్బంది లో భాగంగా ఈ రోజు మెదక్ డి ఎస్ పి శ్రీ సైదులు గారు టేక్మల్ మండలం కమ్మరికత్త గ్రామాన్ని సందర్శించడం జరిగింది, గ్రామములో డి ఎస్ పి గారు మాట్లాడుతూ గ్రామ ప్రజలకు, బాల్య వివాహాలు వాటి చట్టాలు వాటి పై అవగాహనా, ఎవరైనా బాల్య వివాహనికి సహకరిస్తే వారికి పడే శిక్షలు, సైబార్ నేరాలు వాటి భారిన పడకుండా తీసుకోవల్సిన జగ్రత్వాలు అనగా తమకు వచ్చిన ఓటిపి ని ఎవరికీ చెప్పకపోవడం, తెలియని లింక్ లను ఓపెన్ చేయకుండా ఉండుట, తెలియని వ్యక్తులతో ఆన్లైన్లో చాటింగ్ మరియు వీడియో కాల్స్ మాట్లాడకుండా ఉండుట, సైబెర్ ఫ్రాడ్ జరిగి డబ్బులు పోగొట్టుకున్నట్లయితే వెంటనే సైబర్ హెల్ప్ లైన్ నెంబర్ 1930 కి కాల్ చేయడం, మహిళల రక్షణకై ఉన్న చట్టాలు వాటి ప్రాముక్యత, 100 డైయల్ మరియు చైల్డ్ హెల్ప్ లైన్ 1098 ప్రాముక్యత మరియు వాటి వినియోగం గురించి గ్రామస్తులకు వివరించడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ రామచంద్రయ్య, పంచాయితి సెక్రటరీ మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.డిఎస్‌పి తో పాటు టేక్మాల్ ఎస్ఐ బి. లింగం సిబ్బంది చెన్నయ్య స్వామి లు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన బిజెపి గిరిజన మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి తాటి కృష్ణ



**ములుగు, మార్చి 22 (అక్షర వెలుగు):** తాడ్వాయి మండల కేంద్రంలోని కాటపూర్ గ్రామంలో మహ్మద్ అయూబ్ పాషా తమ్ముడి వలిమా రిసెప్షన్ కార్యక్రమానికి హాజరైన బిజెపి గిరిజన మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి తాటి కృష్ణ ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మల్లెల రాంబాబు జిల్లా ఉపాధ్యక్షుడు కొండూరి నరేష్ మైనార్టీ మోర్చా జిల్లా అధ్యక్షుడు మహ్మద్ యాకుబ్ పాషా మైనార్టీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి సయ్యద్ నాగూల్ మీరా దళిత మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి గద్దల రఘు మైనార్టీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు మహ్మద్ ఎజాజ్ ఖాన్ మైనార్టీ మోర్చా మండల అధ్యక్షుడు షేక్ అబ్రోజ్ మైనార్టీ మోర్చా మండల ప్రధాన కార్యదర్శి సయ్యద్ యాకుబ్ పాషా(చోటు)హరిఫ్ ఆసీఫ్ తదితరులు పాల్గొన్నారు.

## పైలాన్ కాలనీ ప్రభుత్వ ఆరోగ్య ఉప కేంద్రం సేవలు ప్రారంభం




**నాగార్జునసాగర్, మార్చి 22 (అక్షర వెలుగు):** పైలాన్ కాలనీ లోని ప్రభుత్వ ఆరోగ్య ఉప కేంద్రము పున ప్రారంభించి రోగులకు సేవలు అందిస్తున్నారు. ఇటీవల కొంత కాలం నుండి ఆరోగ్య రూప కేంద్రం మూసివేయడంతో రోగులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఈ విషయాన్ని స్థానికులు ఆస్పత్రి చీఫ్ మెడికల్ ఆఫీసర్ దృష్టికి తీసుకు వెళ్లడం తో వెంటనే స్పందించి పైలాన్ కాలనీ లోని ప్రభుత్వ ఆరోగ్య ఉప కేంద్రం ను పున ప్రారంభించి రోగులకు సేవలు అందుబాటులోకి తీసుకు వచ్చినందుకు ప్రభుత్వ ఆసుపత్రి చీఫ్ మెడికల్ ఆఫీసర్ భానుప్రసాద్ కు స్థానికులు, రోగులు కృతజ్ఞతలు తెలిపారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే



**సంగారెడ్డి, వట్‌పల్లి మార్చి 22 (అక్షర వెలుగు):** సంగారెడ్డి జిల్లా అందోల్ నియోజకవర్గం వట్‌పల్లి మండలం బిజిలీపూర్ గ్రామంలో ఇటీవల మరణించిన టిఆర్ఎస్ పార్టీ మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు షాబుద్దీన్ తల్లి బోడల్ల నరసింహులు కుటుంబాలను మంగళవారం అందోల్ శాసన సభ్యులు చంటి క్రాంతి కిరణ్ పరామర్శి ంచారు. ఈ సందర్భంగా వారి చిత్రపటాలు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పద్మారావు ఎం పి టి సి నవీన సదానందం ఉప సర్పంచ్ మల్లేశం సోషల్ మీడియా కోఆర్డినేటర్ ఈ ప్రవీణ్ కుమార్ పి ఎస్ సి ఎస్ చైర్మన్ వినోద్ గౌడ్ మాజీ సర్పంచ్ సత్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

Edited, Printed, Published & owned by **GOSUKONDA PRUDHVIRAJU**, Published From, H.No. 6-17, VI:PALIVELA, MANDAL:MUNUGODE, DIST: NALGONDA - 508244, TELANGANA,
Printed at **GPR PUBLICATIONS**. H.NO: 6-17, VI:PALIVELA, MANDAL:MUNUGODE, DIST: NALGONDA - 508244, Editor: **GOSUKONDA PRUDHVIRAJU**,
TITLE CODE.TELTEL02057, Cell:8464816456 Email: aksharavelugudaily@gmail.com, Website: www.aksharavelugu.com